

## సర్పంచ్ ఎన్నికల సమరం

5

## రేవంత్ రెడ్డి వర్సెస్ బీఆర్ఎస్

- ముఖ్యమంత్రికి పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన ఛాలెంజ్


# ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 01-12-2025 పేజీలు : 8


# తొలి విడత నామినేషన్ల పరిశీలన పూర్తి



వరంగల్ :మొదటి విడత జరిగే పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల పరిశీలన పూర్తయ్యింది. దీంతో అభ్యర్థులు నామినేషన్లు వేసిన కొందరిని పోటీ నుంచి ఉపసంహరింప చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల కోసం కొన్ని చోట్ల ఎక్కువ మంది నామినేషన్లు వేయగా, మరికొన్ని చోట్ల ఇద్దరు, ముగ్గురు మాత్రమే బరిలో ఉన్నారు. తక్కువ మంది ఉన్న చోట ఏకగ్రీవం కోసం పోటీదారులను నామినేషన్ల ఉపసంహరణ కోసం బుజ్జగింపులు ప్రారంభమయ్యాయి. నామినేషన్ ఉపసంహరించుకుని మద్దతు ఇవ్వాలంటూ ప్రాధేయపడటం, బుజ్జగించడం వంటి వాటితో గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. ఉపసంహరణకు రెండు రోజులు గడువు ఉండడంతో ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.

### సెలవు దినం రోజున

# దర్జాగా కాలువలు కబ్జా..

### వాలు కట్టడం కోసం జెసిబితో తవ్వకాలు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 30 (ప్రజాజ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో ఎదేచ్ఛగా అక్రమార్కులు చిన్న కాళేశ్వరం సంబంధించిన పైప్ లైన్ మరియు ఎర్ర చెరువు కాలువలను ఎదేచ్ఛగా ఆదివారం రోజున జెసిబి తో తవ్వకాలు ప్రారంభించారు. సెలవు దినం రోజున అధికారులు అందుబాటులో ఉండరని అక్రమార్కులు ప్రభుత్వానికి సంబంధించిన భూమిని తమ ఇష్టానుసారంగా జెసిబి తో చుట్టూ వాలు నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. సంబంధిత అధికారులను తహసిల్దార్ ను ఫోన్ లో సంప్రదించగా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ప్రజా జ్యోతి న్యూస్ విలేకరి ఇరిగేషన్ మరియు చిన్న కాళేశ్వరం ఈ ఈ లను ఫోన్లో సంప్రదించగా తమకేం సంబంధం లేనట్టుగా దాటవేస్తూ పొంతనలేని సమాచారం ఇచ్చారు. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన అధికారులు ఇలా నిర్లక్ష్యం గా




వ్యవహరించడం దుర్మార్గమని ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గతంలో ఇదే భూమిపై నిర్మాణం చేస్తున్న దశలో కేసులు కూడా అయినాయని మండలంలోని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## నామినేషన్ల స్వీకరణలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

మిగతా 7లో...

# బురాన్ పల్లి మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి నవంబర్ 30 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లారాయపర్తి మండలం బురహాన్ పల్లి గ్రామంలోమాజీ ఎంపీటీసీ బిజ్జాల సంధ్య భర్త బిజ్జల సోమనాథం ఆదివారం ఉదయం గుండె పోటుతో హఠాత్మరణం చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి భౌతిక దేహానికిపూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తో జిల్లా, మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి , జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ , రేపటి మాజీ సర్పంచ్ గారే నరసయ్య కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.

# బిజ్జాల సోమన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**రాయపర్తి నవంబర్ 30 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బుర్హానపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎం పీ టీ సీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిజ్జల సోమన్న శనివారంగుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం తో స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రజా సేవను ధ్యేయంగా పెట్టుకొని పార్టీ బలం పెంచడానికి సంవత్సరాల తరబడి కృషి చేసిన సోమన్న మరణ వార్తను విన్న కాంగ్రెస్ నాయకులు దిగ్భ్రాంతితో చెందారు.విషయం తెలుసుకున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి వెంటనే బుర్హానపల్లి గ్రామానికి చేరుకుని, సోమన్న పార్థివదేహాన్ని సందర్శించారు. ఆయన మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో తాము భాగస్వాములమని తెలిపారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూబిజ్జలా సోమన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. ఆయన జీవితమంతా గ్రామ అభివృద్ధికి,అంకితమైంది. ఇలాంటి నిబద్ధత గల నాయకుడిని కోల్పోవడం బాధాకరం, ఆయన సేవలు పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి అని పేర్కొన్నారు..సోమన్న మరణంతో గ్రామ ప్రజల్లో దుఃఖం నెలకొంది. ఆయన మంచి మనసు, మాట తప్పని నడవడి, ప్రజలకు అందుబాటులో ఉండే తీరు



అందరి హృదయాల్లో నిలిచిపోయాయి. గ్రామ రాజకీయాల్లో ఆయన ఉనికి ఒక ఆధారంగా ఉండేదని స్థానికులు భావిస్తున్నారు.బిజ్జలా సోమన్న మృతి, రాయపర్తి మండలం కాంగ్రెస్ పార్టీకే కాకుండా, మొత్తం నియోజకవర్గానికి తీరని నష్టంగ భావిస్తున్నామన్నారు భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, టిపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి , ఆకుల సురేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# "అభివృద్ధికి జై కొడుతున్న ఏటూరు నాగారం గ్రామ ప్రజలు

**ఏటూర్ నాగారం నవంబర్ 30 ప్రజా జ్యోతి :**
గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత 6 7 వార్డుల్లో ప్రచారానికి వెళ్లగా అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రతి వీధిలో, ప్రతి ఇంటి వద్ద ప్రజల ఆశీస్సులు, మద్దతు వెల్లువలా వస్తున్నాయి.ప్రజల ఈ మద్దతు చూస్తుంటే, మన గ్రామంలో సంపూర్ణ అభివృద్ధికి ప్రజలు ఎంతగా కోరుకుంటున్నారో అర్థమవుతోంది.మీ ఆదరణ, మీ ఓటుతో గెలిచి, గ్రామ సేవలో అఖండ విజయం సాధిద్దాం! ఏటూర్ నాగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడు, తాడూరి రఘు, మాదరి రామయ్య, సప్పిడి రామ్ నరసయ్య,



కుమ్మరి చంద్రబాబు, జాడి బోజరావు, ఖలీల్, మెరుగు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# పంచాయతీ ఎన్నికలపై అన్ని మండలాలతో సమీక్ష సమావేశం

**సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన దొంతి**

**నర్సంపేట నవంబర్ 30 నవంబర్ 30 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట నియోజకవర్గంలో అన్ని మండలాల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో నేడు పంచాయతీ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్ని మండలాల నాయకులకు పంచాయతీ ఎన్నికలపై దిశానిర్దేశం



చేశారు. అదే విధంగా డిసెంబర్ 5న నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో నాయకులకు నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనని విజయంతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.

# బి ఆర్ ఎస్ నాయకులు విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**రాయపర్తి నవంబరు 30 ప్రజా జ్యోతిః**
బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఆదివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో ఆదివారంసర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం లో భాగంగా వివిధ గ్రామాల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించి, గ్రామ పార్టీ ఇంచార్జి లతో సమావేశం నిర్వహించినరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు చేరికల కమిటీ కన్వినర్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.మరియు మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొదటి సర్పంచ్ సీటు కు బోనీ కొట్టిన కాంగ్రెస్ పార్టీ

**రాయపర్తి నవంబర్ 30 ప్రజాజ్యోతిః**
వరంగల్ జిల్లారాయపర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ మొదటి సర్పంచ్ సీటుకు బోనికొట్టింది . బాలాజీ నగర్ తండాలో కాంగ్రెస్‌కు ఏకగ్రీవ విజయం.పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. బాలాజీ నగర్ తండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో



కాంగ్రెస్ అభ్యర్థి మోహన్ లాల్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలోఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు చేయడంతో, ఆయన పదవి ఏకగ్రీవంగా మారనుంది. దీంతో మొదటి స్థానం కాంగ్రెస్ పార్టీకే దక్కింది. స్థానికంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.ఏకగ్రీవ విజయం అనంతరం అభ్యర్థి మోహన్ లాల్ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ ని అభినందించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి, గ్రామ అభివృద్ధికి కట్టుబడి ప్రజలు విశ్వసించిన బాధ్యతను మోహన్ లాల్ నెరవేరుస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. దినీవల్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతున్న సంకేతాలుగా ఈ ఏకగ్రీవ విజయం రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కాగా ఎన్నిక ను అధికారికంగా విత్డ్రాల్ల అనంతరం ప్రకటించవలసి ఉంది.

# ఏటూరు నాగారం ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంతో బాధితుల ఆవేదన

**ఏటూర్ నాగారం నవంబర్ 30 ప్రజా జ్యోతిః**
ఏటూరునాగారం ఎక్సైజ్ అధికారులకు మా ఇండ్ల మధ్యలో వైన్ షాప్ వద్దు అని లిఖితపూర్వకంగా కంప్లైంట్ ఇచ్చినప్పటికీ తిరిగి అదే ప్లేస్ లో వైన్ షాప్ ఓపెన్ చేస్తున్నారని అధికారులకు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదని బాధితులు వాపోతున్నారు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు. ఎన్నికల సమయంలోఅసహనం వ్యక్తం చేస్తున్నారు ఎక్స్చేంజ్ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటూ ప్రజలు ఫోన్ చేస్తే లిఫ్ట్ కూడా చేయడం లేదని బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# పంట అవశేషాల దహనం రైతులకు, భూమి సారానికి, పర్యావరణానికి జీవ వైవిధ్యానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తుంది

### జనగాం మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** పంట అవశేషాల దహనం రైతులకు, భూమి సారానికి, పర్యావరణానికి జీవ వైవిధ్యానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తుందని జనగాం మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని సందేశం ఆదేశాల మేరకు రైతులకు పలు సూచనలు చేశారు. వరి కోతల అనంతరం కొంతమంది రైతులు వరి కొయ్యలను (పంట అవశేషాలను) తగలబెడుతున్న ఘటనలు కొన్ని ప్రాంతాల్లో గమనించబడుతున్నాయని, పంట అవశేషాల దహనం రైతులకు, భూమి సారానికి, పర్యావరణానికి మరియు జీవ వైవిధ్యానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో జనగాం మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి పలు సూచనలు చేశారు. వరి కొయ్యలను కాల్చడం వలన కలిగే అనర్థాలుబీ భూమిలో సహజ సమతుల్యత దెబ్బతినడం : వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల కలిగే తీవ్రమైన వేడితో పంటల వృద్ధికి మేలు చేసే సూక్ష్మజీవులు పూర్తిగా నశిస్తాయి, భూమి పరిసర జీవరాశిఎ పాములు, ముంగిసలు, ఉడుములు, తొండలు వంటి అనేక జీవులు చనిపోతాయి, దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని, పంటల దిగుబడులు తగ్గిపోవడం అనివార్య మవుతుందని తెలిపారు.

వాయు కాలుష్యం పెరుగుతుంది : పంట అవశేషాలను కాల్చడం వల్ల గాల్లో పొగ, ధూళి కణాలు అధికమై వాతావరణ కాలుష్యం పెరుగుతుంది, ఇది మనుషుల ఆరోగ్యానికే కాక జంతువుల ఆరోగ్యానికీ హానికరం భూసారం తగ్గుతుంది : కొయ్యలను కాల్చడం వల్ల భూమి ఉపరితల ఉష్ణోగ్రత పెరిగి నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్, వంటి ముఖ్య పోషకాలు నశిస్తాయి, భూమి సారం తగ్గడం వల్ల పంటల దిగుబడిలో నేరుగా తగ్గుదల కనిపిస్తుంది. తరువాతి పంటలకు ప్రమాదం :హార్వెస్టర్ వాడకంతో పొలాల్లో మిగిలే గడ్డి మరియు కొయ్యలను రైతులు కాల్చితే భూమి దిగుబడిని పెంచే సేంద్రీయ పదార్థాలన్నీ నశిస్తాయి, ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కూడా అగ్నికి గురయ్యే ప్రమాదం ఉంటుంది.వరి కొయ్యలను భూమిలో కలిపి దున్నడం వలన కలిగే ప్రయోజనాలు సేంద్రీయ కర్బనం పెరుగుతుంది : వరి అవశేషాలు మట్టిలో కలవడం వల్ల సేంద్రీయ కర్బనం స్థాయి పెరిగి, భూమి నిర్మాణం మెరుగుపడుతుంది, ఫలితంగా దిగుబడి 5%-%10శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. ఎరువుల వినియోగం తగ్గుతుంది : దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే కొయ్యలు రెండు వారాల్లో కుళ్ళి మట్టిలో కలిసిపోతాయి. దీంతో డీఏపీ వినియోగాన్ని సగం వరకు తగ్గించుకోవచ్చు, ఎకరాకు దాదాపు ఒక టన్ను సేంద్రీయ ఎరువు సమానమైన మట్టిపోషకాలు లభిస్తాయి. నీటి నిల్వ సామర్థ్యం మెరుగుపడుతుంది : వరి అవశేషాలను దున్నడం వల్ల భూమి గుల్లగా మారి, నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది, దీంతో తదుపరి పంటల్లో నీటి వినియోగం తగ్గుతుంది. పంటలకు అదనపు పోషకాలు అందుతాయి : వరి కొయ్యల్లో సహజంగా 2 శాతం నత్రజని, 4 శాతం భాస్వరం, జింక్, మాంగనీస్, ఇనుము, క్యాల్షియం వంటి పలు సూక్ష్మ పోషకాలు ఉంటాయి. వాటిని భూమిలో కలపడం ద్వారా మొక్కలకు ప్రత్యక్ష పోషణ లభిస్తుందనీ తెలిపారు.. "వరి కొయ్యలను కాల్చడం తక్షణ ప్రయోజనాలని, కానీ దీర్ఘకాలంలో రైతుకు భారీ నష్టాన్ని కలిగించే చర్య. ప్రభుత్వం అందుబాటులో ఉంచిన మల్చర్, హ్యాపీ సీడర్, సూపర్ సీడర్ వంటి యంత్రాలను ఉపయోగించి పంట అవశేషాలను మట్టిలో కలపడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు భూమి సారాన్ని పెంపొందించవచ్చు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేపట్టి, పంట అవశేషాల దహనం వంటి హానికర చర్యలను పూర్తిగా మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి అనిల్ మరియు రైతులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం:దొంతి మాధవరెడ్డి పిలుపు

### సర్కారు పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

### నెక్కొండ మండల స్థాయి కార్యకర్తల సమావేశం



**నెక్కొండ నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకులు సమన్వయంతో కృషి చేయాలని నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ప్రతిపక్ష పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం నెక్కొండ పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ... అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు పూర్తిగా వివరించాలని కోరారు. అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నందుకు ప్రజలు అభినందిస్తున్నారని, వారి సహకారంతో రాబోయే అన్ని గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. అధికార పార్టీకి ఓటు వేసి పల్లెల్లో అభివృద్ధికి బాటలు వేద్దాం అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, డాక్టర్ పులి అనిల్ కుమార్, మండల అధ్యక్షులు బక్కి అశోక్, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, పాలయి రవి కుమార్, మాధవరెడ్డి మదాసి రవి, మండల ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఎ జి పి బండి శివకుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష రాము, మహిళా మండల అధ్యక్షురాలు తాటిపత్రి నాగేంద్రమ్మ, మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, దూదిమెట్ల కోలయ్య, కొత్తపెల్లి రత్నం, బొమ్మెరాబోయిన రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెలవు దినం రోజున దర్జాగా కాలువలు కబ్జా

### వాలు కట్టడం కోసం జెసిబితో తవ్వకాలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో ఎదేచ్ఛగా అక్రమార్కులు చిన్న కాళేశ్వరం సంబంధించిన పైప్ లైన్ మరియు ఎర్ర చెరువు కాలువలను ఎదేచ్ఛగా ఆదివారం రోజున జెసిబి తో తవ్వకాలు ప్రారంభించారు. సెలవు దినం రోజున అధికారులు అందుబాటులో ఉండరని అక్రమార్కులు ప్రభుత్వానికి సంబంధించిన భూమిని తమ ఇష్టానుసారంగా జెసిబి తో చుట్టూ వాలు నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. సంబంధిత అధికారులను తహసిల్దార్ ను ఫోన్ లో సంప్రదించగా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ప్రజా జ్యోతి న్యూస్ విలేకరి ఇరిగేషన్ మరియు చిన్న కాళేశ్వరం ఈ ఈ లను ఫోన్లో సంప్రదించగా తమకేం సంబంధం లేనట్టుగా దాటవేస్తూ పొంతనలేని సమాచారం ఇచ్చారు. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన అధికారులు ఇలా నిర్లక్ష్యం గా వ్యవహరించడం దుర్మార్గమని ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గతంలో ఇదే భూమిపై నిర్మాణం చేస్తున్న దశలో కేసులు కూడా అయినాయని మండలంలోని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రాయపర్తి మండలంలో ఏకగ్రీవం దిశగా మూడు గ్రామ పంచాయతీలా

**రాయపర్తి నవంబర్ 30 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని 40 గ్రామ పంచాయతీలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న నామినేషన్ ల లో భాగంగా కృష్ణాపురం గ్రామంలో గ్రామస్తులంతా కలిసి స్వతంత్ర అభ్యర్థి గ కొండం రంగారెడ్డి నేకగ్రీవంగాఎన్నుకోవడంతోపాటు 8 మంది వార్డుసభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఆయన ఎన్నిక లాంచనము గా మిగిలింది. బాలాజీ నగర్ తండాలో మోహన్లాల్ ను గ్రామస్తులు అంత కలిసి ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఆయన ఎన్నిక కూడా ఏకగ్రీవమైనట్టు తెలిసింది. కాగా మండలంలోని మురిపిరాల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల కోసం రెండు నామినేషన్లు సర్పంచ్కు దాఖలు అయ్యాయి దీనిలో విత్డ్రాల్ అనంతరం ఈ సీటు కూడా ఏకగ్రీవమే కానుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీంతో మూడుగ్రామాలుమండలంలో ఏకగ్రీవం దిశగా పరుగులెత్తుతున్నాయని మూడో తేదీ నాటికి అధికారులు పూర్తిస్థాయిలో ఏకగ్రీవంగా ప్రకటించనున్నట్లు తెలుస్తున్నది అని ప్రజలు అంటున్నారు.ద

# నాగుర్ల పరామర్శ

**పరకాల, నవంబర్ 30,(ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరు కొత్తపల్లి మండలం చిన్నకోడేపాక గ్రామానికి చెందిన పెరుమళ్ళ చక్రపాణి తల్లి అకాల మరణం చెందిన విషయం తెలుసుకుని చక్రపాణిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారి వెంట జెండా రాజేష్, జూపాక భాస్కర్, బొమ్మరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మేడారం జాతర ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ఏర్పాట్లు

**- గట్టమ్మ దేవాలయం వద్ద ట్రాఫిక్ నియంత్రణ కీలకం**

**- ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుకై జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ కసరత్తు**


**- ట్రాఫిక్ నిరాటంక ప్రవాహమే ప్రధాన ఎజెండా**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలోని మేడారం జాతర ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర జనవరి నెలలో ప్రారంభంకానున్న నేపథ్యంలో భక్తులు ప్రథమంగా ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గట్టమ్మ దేవాలయన్ని సందర్శించి మొక్కులు చెల్లిస్తారు. ఈ సందర్భంగా గట్టమ్మ దేవాలయానికి భారీసంఖ్యలో భక్తుల తాకిడి ఉన్న నేపథ్యంలో ములుగు జిల్లా ఎస్పీ వాహనాల రద్దీ పార్కింగ్ పై ప్రత్యేక శ్రద్ధ వహించారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ ప్రత్యామ్నాయ దారిని ఏర్పాటు చేసేందుకు ఆదివారం అటవీశాఖ జిల్లా అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి ఏర్పాట్లపై ఎస్పీ పరిశీలించి ప్రణాళికను రూపొందించారు. ప్రభుత్వ వాహనాలు, ప్రైవేట్ వాహనాల పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో ములుగు డిఎస్పీ రవీందర్ , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శంకర్, ములుగు సీఐ సురేష్, ములుగు ఎస్సై వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండలంలో స్క్రూట్నీ అనంతరం బరిలో ఉన్న సర్పంచ్ వార్డ్ సభ్యులు

**రాయపర్తి నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో మొదటి విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు స్వీకరించిన సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్లలో స్క్రూట్ ని అనంతరం మిగిలిన సర్పంచ్ వార్డు సభ్యుల వివరాలు మండలంలో మొత్తం గ్రామపంచాయతీలు 40 సర్పంచ్ స్థానాలు, వార్డు సభ్యుల స్థానాలు 342 స్థానాలు ఉన్నాయి. వీటిలో సర్పంచులకు 285 నామినేషన్ స్వీకరించారు. ఇందులో స్క్రూట్ ని అనంతరం 282 నామినేషన్లు ఉన్నాయి. మూడు దరఖాస్తులు రిజెక్ట్ అయ్యాయి. అలాగే వార్డు సభ్యుల స్థానాలకు 698 నామినేషన్లు స్వీకరించగా అందులో స్క్రూటినీ అనంతరం రెండు దరఖాస్తులు రిజెక్ట్ కాగా 696 మంది బరిలో ఉన్నట్టు రాయపర్తి ఎంపీడీవో కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు.



## నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ కలెక్టరేట్ నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.



## ఘనంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు మాదిగ జన్మదిన వేడుకలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ జన్మదిన వేడుకలు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బొచ్చు సమ్మయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్యాంబాబు మాదిగ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై శ్యాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఇరుగు పైడి మాదిగ, ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, ప్రజా సంఘాల చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్, తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మ కంటి రమేష్ వర్మ, ఎంఎస్పీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి రవీందర్ మాదిగ, మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ మాదిగ, రవి గౌడ్, నక్క రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**సీఎం మీటింగుని విజయ వంతం చేయండి - ఎమ్మెల్యే దొంతి**




**చెన్నారావుపేట నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకులు పనిచేయాలని స్థానిక నర్సంపేట నియోజకవర్గశాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు... డిసెంబర్ 05 న అభి వృద్ధి పనులను శంకుస్థాపన చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రానున్నారని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు..150 కోట్లతో ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం 55 కోట్లతో రోడ్డు రోడ్డు నిర్మాణం సెంట్రల్ లైటింగ్స్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు మండలానికి 3 వేల కోట్ల రూపాయల రుణ సౌకర్యం కల్పిస్తున్నామని పాకాల ఆయకట్టు కాలువల నిర్మాణాలు వాగు పైన వంతెన నిర్మాణం చేపట్టామని వారు అన్నారు...ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు ...రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు వివరించాలని కోరారు..అభివృద్ధి ధ్యేయం గా కాంగ్రెస్‌పార్టీ పని చేస్తున్నారని ప్రజలు అభినందిస్తున్నారు..వారి సహకారంతో రాబోయే అన్ని గ్రామాలలో స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఈ సమావేశంలో అధికార పార్టీకి ఓటు వేసి పల్లెల్లో అభివృద్ధికి బాటలు వేద్దామన్నారు. ఈ కార్యక్రమం లో టి పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు డాక్టర్ పులి అనిల్ కుమార్ వేముల సాంబయ్య గౌడ్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీలు కేతిడి వీరారెడ్డి సాంబ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది నారాయణ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్ మాజీ ఎంపీటీసీ రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్ ధోనీ కమలమ్మ బొంత శ్రీను కుండే కుమార స్వామి మార్కెట్ డైరెక్టర్ లు కోరె కుమారస్వామి చీర అశోక్ మండల కమిటీ నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసిలు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం కి ఓంకార్ పేరు నామకరణం చేయాలి లేదా నర్సంపేట మెడికల్ కాలేజీకి ఓంకార్ పేరు పెట్టాలి

**ఎం సిపిఐయు పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్**



**చెన్నారావుపేట నవంబర్ 30 ( ప్రజా జ్యోతి):** నర్సంపేటలో నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ జనరల్ ఆసుపత్రికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మహనీయులు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ పేరును పెట్టాలి ఈరోజు చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎం సిపిఐ యూ పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ వచ్చేనెల 5న నర్సంపేట కు ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా నర్సంపేటలో 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి కామ్రేడ్ ఓంకార్ స్మృతి వనం ఏర్పాటు చేయాలని. అదేవిధంగా నర్సంపేట లోని మినీ స్టేడియం కు అయినా ఓంకార్ పేరు పెట్టాలని అన్నారు నర్సంపేట మెడికల్ కాలేజీ నిర్మించిన స్థలం ఎంసిపిఐ (యు) పార్టీ భూ పోరాటం ఫలితంగా అనే రక్షించబడిందని అందుకోసం ఎం సిపిఐ (యు) నాయకత్వం జైలుకు కూడా వెళ్ళింది అన్నారు . కామ్రేడ్ ఓంకార్ గారు ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని నర్సంపేట పేరును దేశవ్యాప్తంగా వినిపించడం లో ఓంకార్ పాత్ర కీలకమన్నారు .వారి పేరు చిరస్థాయిగా ఉండాలంటే వారి చరిత్రను నిలపాలన్నారు . ఓంకార్ త్యాగాలను రాజకీయ విలువలను ఆదర్శాలను ముందు తరాలకు అందించే విధంగా ఉండాలని అన్నారు.

# స్కూల్ వ్యాన్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి

## అఖిలపక్ష పార్టీలు, విద్యార్థి యువజన సంఘాల డిమాండ్

### ఒక రోజు సమ్మెకు పిలుపునిచ్చిన స్కూల్ వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, నవంబర్ 30.**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ది కాకతీయ ప్రవేట్ స్కూల్స్ బ్రాండ్ డ్రైవర్స్ మరియు క్లీనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ కాంగ్రెస్ బిజెపి డి.ఎస్.పి టి ఆర్ పి ఏఐటీయూసీ విద్యార్థి యువజన సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యుఐ, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోతుకు.ప్రవీణ్ కుమార్, పీప్పాల రాజేందర్, గీసా సంపత్, క్యాథరాజు సతీష్,కొత్తూరి రవీందర్, రవి పటేల్,వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్,మట్టేవాడ సురేష్ లు హాజరై మాట్లాడుతు ది కాకతీయ స్కూల్ వ్యాన్ డ్రైవర్ క్లీనర్ అసోసియేషన్ మూడు డిమాండ్లు డ్రైవర్ వేతనం 20వేల రూపాయలు, క్లీనర్ వేతనం పదివేల రూపాయలు మరియు 12 నెలల జీతం చెల్లించాలని ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్లతో ప్రవేట్ స్కూల్ యాజమాన్యం (ట్రస్మా)ముందు తీసుకెళ్లినప్పటికీ ఏ ఒక్క డిమాండ్ కూడా పరిష్కారం కాలేదని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు ప్రతి సంవత్సరం స్కూల్ ఫీజులు పెంచుకుంటూ పోతూ యాజమాన్యం లాభాలలో ఉన్నప్పటికీ డ్రైవర్లకు మరియు క్లీనర్లకు జీతాలు పెంచకపోవడం చాలా దారుణమని అన్నారు. వెంటనే వీరి డిమాండ్ నెరవేర్చకపోతే ఒకరోజు సమ్మెకు పులుపునివ్వడం జరిగిందని ఆ సమ్మెకు అన్ని రాజకీయ విద్యార్థి యువజన సంఘాలు మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో ది కాకతీయ ప్రవేట్ స్కూల్ వ్యాన్స్ మరియు క్లీనర్ అసోసియేషన్ నాయకులు నాతరి ప్రదీప్,పువ్వాడ రాంబాబు,జైద నర్సింగ్,మీసాల శ్రీనివాస్, జైద మధు, బొల్లపల్లి అశోక్, ఓరిగంటి కిరణ్,ఎండి షఫీ, నేలి మొగిలి, దుబ్బాక సందీప్ తదితరులు వందమంది పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల సమరం రేవంత్ రెడ్డి వర్సెస్ బీఆర్ఎస్

- ముఖ్యమంత్రికి పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన ఛాలెంజ్

**నర్సంపేట అభివృద్ధిపై నిధులు హామీల విషయంలో సీఎం సమాధానం చెప్పాలి-పెద్ది**

**నర్సంపేట నియోజకవర్గంలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది**

**ఈ ఎన్నికలను ఆయన నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాలుగా ప్రకటించారు**



**చెన్నారావుపేట నవంబర్ 30 (ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...నర్సంపేట నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికలు రేవంత్ రెడ్డి వర్సెస్ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మధ్య జరగబోతున్నాయి. రేవంత్ రెడ్డి మీదనే మా పార్టీ సర్పంచ్ అభ్యర్థులను పోటీ పెడుతున్నాం. ఈ ఎన్నికల్లో నర్సంపేట ప్రజలు మా అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరుతున్నాను అని స్పష్టం చేశారు.**కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రశ్నల వర్షం:**కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో నర్సంపేటకు చేసిందేమీ లేదని ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

నిధులు ఏమయ్యాయి.? రెండేళ్లలో కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలి. నర్సంపేట అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు సమీక్షించ లేదు.? నిధులు ఎందుకు ఇవ్వలేదు.? ప్రజలకు జవాబు చెప్పాలి అన్నారు. **హామీలు గల్లంతు డిసెంబర్ 5 నా నర్సంపేటలో పర్యటించనున్న ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలి:**సన్న వడ్ల బోనస్ సంపూర్ణ రుణమాఫీ, పెంచిన రైతు భరోసా, మహిళలకు, వృద్ధులకు, యువతకు ఇచ్చిన హామీలు ఏమైనవో స్థానిక ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి అని పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.వడ్ల కొనుగోలులో కమిషన్ల దందారైతుల సమస్యలను లేవనెత్తుతూ కాంగ్రెస్ నాయకులపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.మహిళా సంఘాలకు, సొసైటీలకు దక్కవలసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కమిషన్ల కోసంకాంటాలుకొట్టి నడిపిస్తున్నారు అని ఆరోపించారు.**రైతులను పట్టించుకోని ప్రభుత్వం:** రైతులు యూరియా కోసం కష్టపడుతున్నా ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు పట్టించుకోలేదు. గత రెండు సంవత్సరాలలో రైతులకు ఒక్క రూపాయి నష్టపరిహారం ఇవ్వలేదు.అభివృద్ధిని చూసి ఓటు వేయండి.ప్రస్తుత ఎమ్మెల్యే సొంత మండలానికి సైతం నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు.చెన్నారావుపేట మండలంలోని అన్ని గ్రామాలను, తండాలను,పల్లెలను బీఆర్ఎస్ పార్టీయే అభివృద్ధి చేసింది అని ఆయన గుర్తుచేశారు.ప్రభుత్వంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా తాను ప్రజల కోసమే పనిచేస్తున్నానని ఈ ఎన్నికలలో నాయకులు మరింత కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్లు, మాజీ జడ్పీటీసీ, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్, ఉప అధ్యక్షులు, అధికార ప్రతినిధి, మండల నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట నవంబర్ 30 ( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మాట్టేవాడ ఇస్మాయిల్ భార్య రజిత అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి మానవతా దృక్పథంతో వారికి అండగా నిలిచారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు, కృష్ణ చైతన్య రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆదివారం రజిత ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆమెకు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అలాగే బిఆర్ఎస్ గ్రామ యూత్ సభ్యుడు బారేపాక నవీన్ తల్లి చిలుకమ్మ, ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకోగా, వారిని కూడా ఈ సందర్భంగా పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య, మండల కార్యదర్శి సాదు నర్సింగరావు, మరియు నాయకులు పసునూరి యాకోబు, పందిర్ల రాజేందర్, జెంగిలి కిరణ్, జెంగిలి పాణి, ఆకులపల్లి సుదర్శన్, బారేపాక నవీన్, ప్రవీణ్, పులిచెరు కనకరాజ్, మాదాసి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకు పెద్ది సుదర్శన్ రెడ్డి దిశానిర్దేశం

**నెక్కొండ, నవంబర్ 30 (ప్రజా జ్యోతి):**
స్థానిక సంస్థల సందర్భంగా నెక్కొండ మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఉల్లాస భరిత వాతావరణంలో జరిగింది. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ, రాబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో బీఆరెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, ఎన్నికల ప్రచారానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ది చెప్పాలని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఒప్పందాలు, కమీషన్ల కోసమే స్థానిక శాసనసభ్యులు ముఖ్యమంత్రిని పొగడుతున్నారని, రెండేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసి, ఇప్పుడు సర్పంచ్ ఎన్నికల కోసం అభివృద్ధి చేస్తానంటూ కొత్త నాటకాలు ఆడుతున్నారని సుదర్శన్ రెడ్డి విమర్శించారు. నెక్కొండ పెద్ద గ్రామ పంచాయతీని పురపాలక సంఘం(మున్సిపాలిటీ) గా మార్చలేని అసమర్థులు కాంగ్రెస్ నాయకులని ఆయన ధ్వజమెత్తారు. అధికార పక్ష నాయకులు ఎన్నికలను ఎదుర్కోలేక, న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ నెక్కొండ ప్రజల మనోభావాలతో ఆటా లాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర వెనుకబడిన తరగతుల (బిసి లకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పక్షాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానిక సంస్థల ఎన్నికలలో నిలదీయాలని, తగిన గుణపాఠం చెప్పాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీఆరెస్ కార్యకర్తలంతా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, బీఆరెస్ అభ్యర్థుల విజయానికి అహర్నిశలు కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. మాజీ శాసనసభ్యులు చేసిన ప్రసంగం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే ఎన్నికల్లో బీఆరెస్ విజయం ఖాయమని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు.



# క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసానికీ దోహదపడుతాయి

**- ఎమ్మెల్యే నాగరాజు**



**హసన్‌పర్తి,నవంబర్-30(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం భీమారం ప్రాంతంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి రాకెట్లు ఊపుతూ సరదాగా ఆటల్లో పాల్గొని వారి ఉత్సాహాన్ని పెంపొందించారు. అనంతరం బ్యాడ్మింటన్ కోచ్ శీలం నరేందర్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసానికీ దోహదం చేస్తాయని, గెలుపు%-%ఓటములు సహజం కాబట్టి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, హనుమకొండలో రాష్ట్రంలోనే నాల్గవ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. పర్వతగిరి మండలం కల్లెడకు చెందిన పారా అథ్లెట్ దీప్తి జీవాంజీకి ప్రభుత్వం కోటి రూపాయల ప్రోత్సాహకం అందించిందని తెలిపారు. తాను కూడా క్రీడాకారుడినేనని, వర్ధన్నపేటలో క్రీడా రంగ బలోపేతానికి కృషి చేస్తున్నానని చెప్పారు. యువత మత్తులను వదిలి మైదానాలకు చేరాలని, క్రీడాకారుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే హసన్‌పర్తి ప్రాంతంలో ఇండోర్ స్టేడియం నెలకొల్పేందుకు చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత గ్రంథాలతో దేవాలయాల చరిత్ర తెలుసుకోవచ్చు

**త్రైత సిద్ధాంతం భగవద్గీత గురించి ప్రచారం చేస్తున్న హుజురాబాద్ కమిటీ సభ్యులు**



**పరకాల నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక చక్రవర్తి శతాధిక గ్రంథకర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్యమైన ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంతం భగవద్గీత ఆధ్యాత్మిక వాటి అనుబంధ గ్రంథాలను ఇంటింటికి జ్ఞాన ప్రచారం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా దేవాలయంలో యొక్క నిజ అర్థం తెలియజేయబడుతుందని ఏడు గోపురాలు ఏడు ద్వారాలు ధ్వజస్తంభం. గంట. ప్రదక్షణాలకు సంబంధించిన రహస్య జ్ఞానం తెలుపబడుతుందని ఇందు జ్ఞాన వేదిక అధ్యక్షుడు అన్నారు. శరీరం దేవాలయం అయితే అందులో ఉన్న ఆత్మను దేవుడుగా తెలుసుకోవడమే నిజమైన జ్ఞానమని వారు తెలియజేశారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం తెలియజేస్తుందని ప్రతి ఒక్కరూ కర్మయోగము విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, రమేష్ చారి, రవీందర్ రెడ్డి, నరేష్, గోపికృష్ణ, వంశీకృష్ణ, రామస్వామి, శివ సాయి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, శ్రీదేవి, పద్మ, ప్రియాంక, రాధిక, సుమలత, ఆశ్రిత, అద్వితీయ, నక్షత్ర, తదితరులు పాల్గొన్నారు.


# ఆరు క్లస్టర్ లుగా మండలంలో నామినేషన్ కేంద్రాలు

**ఎంపీడీవో వనపర్తి అద్వైత**



**ఖానాపూర్/నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడవ దశ లో డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుందని ఖానాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత తెలిపారు. అందుకు గాను మండలంలో 21 పంచాయతీలను ఆరు క్లస్టర్ గా విభజించి నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అశోక్ నగర్, బుధరావుపేట, దబీర్ పేట, ఖానాపూర్, కొత్తూరు, మంగళ వారి పేట క్లస్టర్ పరిధిలోని ఆయా గ్రామపంచాయతీ అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తామన్నారు.

# నాగారం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్



**హసన్‌పర్తి,నవంబర్-30(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం నాగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులుగా చందరాజు లావణ్య-సంతోష్ నామినేషన్ వేశారు. ఎమ్మెల్యే నాగరాజు ఆశీర్వాదంతో, మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు స్థానిక ఎన్నికల్లో ఐక్యంగా నిలిచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సేవల కోసం కాంగ్రెస్ అభ్యర్థులు ముందుండి పని చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తంగేళ్లపల్లి తిరుపతి, బీసీ సెల్ అధ్యక్షులు నక్క రవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బండారి మొగిలి, సీనియర్ నాయకులు దేవేందర్, బుర్ర వెంకటేశ్వర్లు, మీకుల రాజయ్య, భాస్కర్, శ్రీకాంత్, గ్రామ యూత్ అధ్యక్షులు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, టీడీపీ పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరికలు

**- గులాబి కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా**



**ఆత్మకూరు, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్, టీడీపీ పార్టీల నుండి ముఖ్య నాయకులు బిఆర్ఎస్ లో చేరారు. గులాబి కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. హనుమకొండ జిల్లా ఎ ం ం ల నియోజకవర్గం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, టీడీపీ నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేస్తూ పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువాకప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. భారాసలో చేరిన వారిలో టీడీపీ మండల అధ్యక్షులు గోనె మధుకర్, కాంగ్రెస్ నాయకులు కో ఆప్షన్ సభ్యులు అన్నం రాజు, నాయకులు అన్నం మొగిలి, నామాని యాదగిరి, మారేడుగొండ సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ సర్పంచ్ సావు రాజేశ్వర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాయరాకుల రవీందర్, కార్యదర్శి మోతే రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ నాగనబోయిన సాంబయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ లకిడే శివరామ్, యూత్ నాయకులు వేల్పుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**హసన్‌పర్తి,నవంబర్-30(ప్రజాజ్యోతి):** రెండో విడతగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హసన్‌పర్తి మండలంలోని సీతంపేట, నాగారం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. సీతంపేటలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రంలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ఎలా జరుగుతుందో అధికారులు వివరాలను కలెక్టర్‌కు తెలిపారు. ప్రతి గ్రామానికి సంబంధించిన నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకున్న చర్యలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని, హెల్ప్‌డెస్క్ ద్వారా అభ్యర్థులకు అవసరమైన వివరాలు అందించాలని సూచించారు. నామినేషన్ల కోసం తగిన కౌంటర్లు ఉండేలా చూడాలని, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులంతా తప్పనిసరిగా గుర్తింపు కార్డులు ధరించాలన్నారు. తదుపరి ప్రమాదాలు లేకుండా, ఏ అవాంఛనీయ పరిస్థితి తలెత్తకుండా పూర్తి పారదర్శకంగా నామినేషన్ స్వీకరణ జరగాలని ఆమె ఆదేశించారు. అనంతరం నాగారం క్లస్టర్ కార్యాలయంలో ఏర్పాట్లను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రవి, ఎంపీడీవో సుమనవాణి, తహసిల్దార్ కిరణ్‌కుమార్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాలలో వాడి వేడిగా ఎన్నికల సందడి

## స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాలినీ ప్రజలు ఆసక్తికర చర్చ



**ఏటూర్ నాగారం నవంబర్ 30 ప్రజా జ్యోతి :** ఏజెన్సీ గ్రామాలలో వాడి వేడిగా ఎన్నికల సందడి నెలకొంది నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాలినీ ప్రజలు ఆసక్తికర చర్చ. జోరుగా సాగుతుంది.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామ పంచాయతీ ఎలక్షన్ షెడ్యూల్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. మూడు విడతల్లో (డిసెంబర్ 11, డిసెంబర్ 14, డిసెంబర్ 17) సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది.దీంతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. ఇప్పటికే మొదటి విడత నామినేషన్ ప్రక్రియ ముగిసింది. నేటి నుంచి రెండో విడత మొదలు కానుంది. అయితే.. అసలు సర్పంచ్ ఎలా ఉండాలి..? ప్రజలకు సేవ చేసే గుణం మీ సర్పంచ్ అభ్యర్థిలో ఉందా..? ఈ పది పాయింట్స్ ద్వారా తెలుసుకోండి..నిజాయితీ, నైతికతగ్రామ నిధులను పారదర్శకంగా వినియోగించాలి.వ్యక్తిగత ప్రయోజనం కన్నా ప్రజల ప్రయోజనానికి మొగ్గు చూపాలి.ప్రజలతో దగ్గర సంబంధంఎవరైనా గ్రామస్థుడు సమస్యతో వచ్చినప్పుడు వినాలి.అందరికీ చేరువగా, అందుబాటులో ఉండాలి..సమానత భావంకులం, రాజకీయాలు, పార్టీ, వర్గం చూడకుండా అందరినీ సమంగాచూడాలి.గ్రామంలోశాంతి,ఐకమత్యంకాపాడాలి.విద్వత్తు పరిపాలన అవగాహనప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి.గ్రామఅభివృద్ధిప్రణాళికలు రూపొందించగలగాలి.ధైర్యం నిర్ణయసామర్థ్యంఅవసరమైతేకఠిన నిర్ణయాలు తీసుకోవాలి.గ్రామ సమస్యలకు త్వరగా నిర్ణయం తీసుకుని పరిష్కారం చూపాలి..వికాస దృక్పథంరోడ్లు, నీరు, విద్యుత్, పాఠశాలలు, వైద్య సదుపాయాలు, యువత కోసం అవకాశాలు వంటి అంశాల్లో అభివృద్ధికి కృషి చేయాలి..స్పష్టత పారదర్శకతగ్రామ సభలు నిర్వహించి ఆర్థిక వివరాలు ప్రజలకు చెప్పాలి.ఎవరు ఏమి అడిగినా నిజాయితీగా సమాధానం ఇవ్వాలి.నాయకత్వం కమ్యూనికేషన్ స్కిల్స్ప్రజలను ప్రోత్సహించి అభివృద్ధిలో పాలుపంచుకునేలా చేయాలి.అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం పెట్టాలి.శాంతి, సహనం కేసులు, గొడవలు, వాదోపవాదాల్లో మధ్యవర్తిగా ఉండాలి.ఒకరిపై ఒకరికి నమ్మకం పెంచాలి..సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకం.బాధితుడు, గ్రామస్థుడు ఏదైనా సమస్య నిమిత్తం సర్పంచ్ దగ్గరకు వచ్చినప్పుడు ఈ సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కలగాలి.ప్రజలు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఎవరికివారుగా వ్యూహ రచనలు వహిస్తు ఒకరికొకరు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ పావులు కదుపుతున్నారు. ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో నామినేషన్ల ప్రక్రియ పూర్తయి నేడు ఆదివారం తిరస్కరణ గడువు ముగియడంతో నేటి నుండి ఉపసంహరణ అనంతరం అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు అభ్యర్థుల ప్రచారం ముగిసిన అనంతరం ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్నారు.

# “ఊరి కోసం నేను సేవ చేస్తా ఆశీర్వదించండి”

## అలియాబాద్ సర్పంచ్ అభ్యర్థి సనత్‌కుమార్ పటేల్



**పరకాల, నవంబర్ 30,(ప్రజా జ్యోతి):** అలియాబాద్ గ్రామానికి సేవ చేయాలని సంకల్పించిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి శాతరాశి సనత్‌కుమార్ పటేల్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. కామరెడ్డి పల్లి క్లస్టర్ కార్యాలయంలో ఆయన నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సనత్‌కుమార్ పటేల్ మాట్లాడుతూ%ౌ%“ఊరి అభివృద్ధే నా లక్ష్యం. ఎప్పటికప్పుడు ప్రజల మధ్యలో ఉండి సమస్యలు విని పరిష్కరించే నాయకత్వాన్ని మీ ముందు పెడుతున్నాను. మన అలియాబాద్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మీ అందరి సహాయ సహకారాలతో సమష్టిగా ముందుకెళ్దాం” అని అన్నారు. ప్రజల ఆశీర్వాదం, సహకారం తమ విజయాన్ని అందిస్తుందని అభ్యర్థించారు.గ్రామ ప్రజల మద్దతు తెలుపుతూ అభినందనలు తెలిపి విజయాశీస్సులు అందించారు.

# యుద్ధభేరి సభకు బయలుదేరిన బీసీ నాయకులు

## జెండా ఊపి ప్రారంభించిన వరంగల్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30,(ప్రజా జ్యోతి):** బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం రాజధాని హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న ‘బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభ’కు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి భారీ సంఖ్యలో బీసీలు తరలివెళ్లారు. హన్మకొండ నక్కలగుట్ట, హరిత హోటల్ వద్ద చేరిన వాహనాలకు బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ జెండా ఊపి ర్యాలీకి ప్రారంభం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీల వాటా 23% నుంచి 17%కు తగ్గించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికలకు ముందు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలుకాలేదని ఆయన విమర్శించారు.గతంలో ప్రభుత్వం ఇచ్చిన 42% రిజర్వేషన్ జీఓ సంఖ్య 9 ప్రకారంసర్పంచ్ స్థానాల కేటాయింపులో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 42% వాటా కట్టబెట్టాలని, లేనిపక్షంలో బీసీ జేఏసీ అన్ని పార్టీలపై తిరుగుబావుట ఎగురవేసే కుట్ర పన్నుతుందని వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, దొడ్డేపల్లి రఘుపతి, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజా దేవి, భీమగాని యాదగిరి గౌడ్, మడిశెట్టి నాగరాజు, తేళ్ల కిషోర్, సుగుణ, గొట్టే మహేందర్, చాగంటి రమేష్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో ఆదివాసి యువత బరిలో నిలవాలి

## జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర



**వెంకటాపురం,నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కొమరం భీమ్ కాలనీలో ఆదివాసీ నాయకులు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర పాల్గొని మాట్లాడుతూ..స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ఆదివాసి యువత బరిలో నిలవాలని ఆదివాసి యువతకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.రాజకీయ పార్టీల మాయ మాటలు నమ్మి 70 ఏళ్లుగా ఆదివాసీలు మోసపోతూనే ఉన్నారని ఆయన మండిపడ్డారు.1976 సంవత్సరంలో ఓటు బ్యాంకు కోసం లంబాడీలను ఎస్టీ జాబితాలో కలిపి ఆదివాసీలకు తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలా? లేక పోతే గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ ఏకంగా 9 గిరిజనేతర కులాలను ఎస్టీ జాబితాలో కలుపుతామని కెసిఆర్ అసెంబ్లీ తీర్మానం చేసిన ఆ పార్టీ కి ఓట్లు వేయాలా?అని ఆయన రాజకీయ పార్టీలను సూటిగా ప్రశ్నించారు.అందుకే రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థులుగా సర్పంచ్ ఎన్నిక లో ఆదివాసి యువత బరిలో నిలవాలని ఆయన అన్నారు.ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగిస్తామని రాజకీయ పార్టీల మేనిఫెస్టో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.కొమరం భీమ్ కాలనీ ఆదివాసీల భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేదంటే రాజకీయ పార్టీలను బహిష్కరిస్తామని ఆయన హెచ్చరించారు.ఈసమావేశంలో తాటి రాజేష్,గోపి,మంగయ్య,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య నూతన మండల కమిటీ ఎన్నిక

**వెంకటాపురం,నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం వెంకటాపురం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ముఖ్యఅతిథులు ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీనివాసరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు,ములుగు జిల్లా మహాసభ ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణమూర్తి,మాడిశెట్టి రాజమౌళీ,జిల్లా నాయకులు కలకోట సంతోష్ కుమార్,వేల్పూరి శ్రీనివాస్ రావు,బచ్చు పూర్ణ చందర్ రావు ఆధ్వర్యంలో వెంకటాపురం ఆర్యవైశ్య నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా వేల్పూరి లక్ష్మినారాయణ,ప్రధాన కార్యదర్శి మడుగురి శ్రీనివాస్,కోశాధికారిగా ఎళ్లంకి శ్రీనివాస్ రావు,ఉపాధ్యక్షులుగా బచ్చు రవి చందర్,కార్యదర్శిగా తాటి పెల్లి రాజన్న,మోదాల సంతోష్ ,సహాయ కార్యదర్శిగా ఆనంతుల సంతోష్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంక హేమసుందర్,ప్రచార కార్యదర్శిగా సోమా చంద్ర శేఖర్,లతో పాటు పలువురు కమిటీ సభ్యులను ఎన్ను కున్నారు.మహిళా కమిటీ మహిళ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా బచ్చు జోష్ణ,మడుగురి సుమతి,కోశాధికారిగా కోట విజయలక్ష్మి,సహాయ కార్యదర్శులుగా,నాళ్ళ రూప,మిట్టపల్లి రేఖ,ప్రచార కార్యదర్శిగాసంక విమల,ఉపాధ్యక్షురాలుగా కలకోట రమాదేవి,వర్కింగ్ ప్రసిడెంట్ గా వేల్పూరీ నళిని,తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

